# లంచం

**వైదిక్**

**అడల్ట్స్ ఓన్లీ కథ!** A

భారతీయుడు సినిమా ంపర్ హిట్టయిన రోజులవి. ఆ సినిమా చూ న ప్రతివాడూ ఓ భారతీయుడిలా ఊగిపోత న్నాడు. మనదేశం ఎందుకు 'డెవ లప్' కావటం లేదో తెలిసొ న ట్లయింది. ఇకమీద లంచా నిరోధానికి కృషి చేస్తానని ప్ర తివాడూ ప్రతిజ్ఞ చేసేస్తున్నాడు. అలాంటి స మయంలో ఒక అమ్మాయి, అబ్బాయి లం చాలు ఇవ్వాల్సి వచ్చింది. అది తప్పుకాదని నేను అనుకుం టున్నాను. మరి ఈ కథ చ దివి మీరేమం టారు?

★ ★ ★

శిరీష డిగ్రీ చదివి చిన్న ప్రైవేటు బ్యాం లో క్లర్క్‌గా చేరింది. రేపు పెళ్ళిచూపులనీ, సాయంత్ర వచ్చేముందు ఆఫీసులో ఓ సెలవు పడేసి రమ్మని తండ్ర వెంకట్రా మయ్య ఆర్డరు.

అది వినగానే శిరీష కస్సుమంది.

''నాన్నా, నాకిప్పుడప్పుడే పెళ్ళి వద్దు'' అంది.

''అదేమిటమ్మాయ్, మొన్నటి వరకు సదువన్నావ్, అదయ్యాక ఉద్యోగమన్నా మరిప్పుడేమయింది?'' అంటూ లా పాయింటు లాగాడు వెంకట్రామయ్య.

''ఈ ఇంట్లో ఉండటం ఇష్టం లేదంటే చెప్పండి వెళ్ళిపోతాను''

''ఛ, ఛ అది కాదమ్మాయ్. వయసులో ఉన్నప్పుడు పెళ్ళి చేసుకుంటేనే అందం. వయసైపోయాక చేసుకుంటే ఏం లాభం చెప్పు. అయినా ఈ కాలం పిల్లలు పెళ్ళి చేయటం నాల్రోజులు లేటైతే లేచిపోతు న్నారు. నువ్వేమిటమ్మాయ్, ఇంకా పో లం మెయిం టెయిన్ చేస్తున్నావ్. పోనీ, నీ మనసులో వరైనా ఉంటే చెప్పు. వాడితోనే నీ పెళ్ళి చేసేద్దాం''

''మనసులో లేడు మెదడులో లేడు'' ని తండ్రిని మింగేసేలా చూస్తూ కాళ్ళు చెప్పుల్లో వేసి విసవిసా పోయింది శిరీష.

అమ్మో, ఈ వేళ కస్సుమంటోందని ంచెం తగ్గాడు వెంకట్రా మయ్య.

★ ★ ★

బ్యాంకుకి వెళ్ళగానే మేనేజర్ పిలిపించ ని, క్యాషియర్ లీవ్‌లో ఉన్నాడని క్యాష్ కౌంటర్‌లో కూర్చోమని చెప్పేడు.

ఆదేమిటో ఈరోజు తనమీద అంద ఆర్డర్ల మీద ఆర్డర్లు పాస్ చేస్తున్నార మకుని-

''నేను కూర్చోను'' అంది శిరీష.

మేనేజర్‌కి కోపం వచ్చింది. ''నీ యిష్టం వచ్చిన పని చేయటానికి ఇది ఇల్లు కాదు, ఆఫీసు. అంతగా ఇష్టం లేకుంటే రిజైన్ చేసి వెళ్ళిపో'' అన్నాడు ఖచ్చితంగా.

చేసేదేమీ లేక నీరసంగా వెళ్ళి క్యాష్‌కౌంటర్లో కూర్చుంది శిరీష. ఇంతలో అక్కడికి కుర్రాడెవరో తగలడి ''డిపాజిట్'' అన్నాడు దాదాపు అరిచినట్టు.

ఆమె ఉలిక్కిపడి, సర్దుకుని ఇవ్వమంది.

అతగాడు బాగ్‌లోంచి అన్నీ పదిరూపాయల నోట్లకట్టలు తీయటం ప్రారంభించేడు.


వాటిని చూడగానే భయపడిందామె.

''ఇలా అంతా చిల్లర తెచ్చారేమిటి?''

''గవర్నమెంటు చిల్లర ముద్రించింది కాబట్టి''

''ఇది ప్రైవేటు బ్యాంక్''

''ప్రైవేటు బ్యాంకుల్లో గవర్నమెంటు నోట్లు కాకుండా ప్రైవేటు నోట్లు తీసుకుంటారని తెలీదే'' అన్నాడతను అమాయకుడిలా.



వెధవ స్పాంటేనియటీ, వెధవ రిటార్ట్ అని మనసులో గొణుక్కుని-

''చిల్లర తీసుకోను, పెద్దనోట్లు తీసుకురా

అప్పుడు తీసుకుంటాను'' అంది.

అలా అని రాసివ్వమన్నాడతను.

తెలివైన వాడిలా ఉన్నాడు-

''రాసివ్వకపోతే ఏం చేస్తావ్?'' అడిగిం ...ఁ

''ధర్నా చేస్తాను. హర్తాళ్ చేస్తాను. రాస్తా ...కో చేస్తాను. ఫైనల్‌గా ఆమరణ నిరాహార దీక్ష చేస్తాను''

ఆ లిస్ట్ వినగానే వణికిపోయిందామె. అ ...త పనీ చేసేట్టున్నాడు. అతడితో సాధ్యమైనంత నెమ్మదిగా-

''సరే, నోట్లకట్టల మీద మీ అకౌంట్ నె ...ర్ వేసుకుంటాను. ప్రస్తుతం కౌంటర్ ఫాయిల్ మీద సైన్ చేసి ఇస్తాను. ...వాత లెక్కబెట్టుకుంటాను'' అంది.

దానికతడు ''వీల్లేదు. ఇలా నోట్లకట్టల ... అకౌంట్ నెంబర్ వేసుకుంటారు సరే, ఆ తరువాత తక్కువొస్తే?'' ... అడిగాడు.

''మీరివ్వండి'' అందామె కాజువల్‌గా.

''మా దగ్గరే తక్కువొస్తాయని నమ్మకం ...ఏటి?''

''అంటే, మేం దొంగల్లా కనబడుతున్నా...?''

''ఏమో ఎవరికి తెలుసు?''

శిరీషకి కోపం నషాళానికంటింది. ''ఏం ...సుకుంటారో చేసుకోండి. నేను తీసుకోను'' అంది కోపంగా.

అలా ఆమె తనతో గొడవ పడటం అతడ ...బాగా నచ్చింది. ఆడదానికి ఆ మాత్రం పొగరు, వగరు ఉండాలి అనుకున్నా...ు. ఇలాంటి పొగరుబోతు పోట్లగిత్తకి ముకుతాడేస్తే ఆ మజాయే వేర...ాపురంలో ముద్దు ముద్దుగా విసుక్కుంటూ, కసురుకుంటూ, తిట్టుకు...టూ, కొట్టుకుంటూ, గిచ్చుకుంటూ ఓహ్... ఊహిస్తేనే అద్భుతంగా ...ంచింది. ఇలాంటి వాళ్ళే పెళ్లయ్యాక ఒకరకమైన గాంభీర్యాన్ని మెయింట...న్ చేస్తారు. అఫ్‌కోర్స్- ఏకాంతంలో తప్ప. ఆడవాళ్ళు వయసు దాచుకున...యత్నంలో గౌరవాన్ని పోగొట్టుకుంటారు. గ్లామర్ కూడా తరిగిపోతుం... అది శిరీష లాంటి కొద్దిమందికే తెలుసు. ఆమెతో నెమ్మదిగా-

''చూడండి ఇది ప్రైవేట్ బ్యాంక్. ఉఫ్... ...ంటే మీ ఉద్యోగం ఊడిపోతుంది. జీతం తీసుకునే టైములో పని చేయ... అనడం నేరం. అదే సెక్షనో గుర్తుకు రావడం లేదు. నాకు తెలీక అడుగు...ు, బ్యాంకుకి పనిచేయటానికి కాకపోతే వామనగుంటలు ఆడడానికొచ్చారా... అన్నాడు.

అతడన్నది నిజమే. ఉద్యోగం పోవడానికి ...తోసేపు పట్టదు. తప్పేది లేక, నోట్లకట్టలు ముందేసుకుంది. యాభైవేలు... అన్నీ పదిరూపాయల నోట్లే. ఖర్మ ఖర్మ, ఈ బ్యాంకులోకే ఇంకా నోట్లు ...బెట్టే మెషిన్ రాకపోవాలా? తన సుతారమైన వేళ్లు ఇన్ని నోట్లు లెక్కబెట్ట...వా? ఆమె నోట్లు లెక్కబెట్టే పనిలో పడింది. అతడు ఆమెవైపే చూస్తున్నా...ు.

ఆమెకు తెలుసు, అతడు తనవైపే చూస్తున...పని. అతడేం చూస్తున్నాడో కూడా తెలుసు. అది పుట్టుమచ్చ- కింది పె...పై పుట్టుమచ్చ.

ఆమె పెదాలు బయటకు పొంగుకొచ్చి వం... తిరిగిపోయి ఉంటాయి. ఆ మోహానికి పెదాల్లోనే ఉందేమో అన్పించేంత ...రగా ఉంటాయామె పెదాలు. అలాంటి ఎర్రటి కింది పెదవిపై నల్లటి కాటు... మక్క- లాంటి పుట్టుమచ్చ.

ఆ పుట్టుమచ్చతో పెద్ద ప్రాబ్లెమ్ వచ్చిపడిం... అదేమంటే కాలేజీలో చదివేప్పుడు అబ్బాయిలు దానిగురించే గుసగుస ల...ుకుంటుంటే ఇబ్బందిగా ఉండేది. దాన్ని పోగొట్టుకోవడానికి శతవిధా... ప్రయత్నించింది. కానీ పోవటం లేదు. ''అబ్బ, పుట్టుమచ్చ చూడు... హా ఎంత బావుంది''.

''ఎవడో కాని అదృష్టవంతుడు గురూ'' అని ...బ్బాయిలు తమలో తాము మాట్లాడుకుంటుంటే కంపరమెత్తేది.

ఒకసారి దాన్ని పోగొట్టుకోవడానికి స్కిన్ స్పె... లిస్ట్‌ని కలిస్తే గంటసేపు క్లాస్

# థ్రిల్‌ని మిస్‌కాకండి!



● సెక్స్ మంచి ఎక్సర్‌సైజ్

● సెక్స్‌పరంగా ఎగ్జయిట్ అయినప్పుడు నిమిషానికి దాదాపు నలభైసార్లు శ్వాస తీసుకోవడం జరుగుతుంది

● మామూలుగా గుండె నిమిషానికి 70 సార్లు కొట్టుకుంటుంది. సెక్స్‌లో పరాకాష్ఠకు చేరుకున్నప్పుడు నూట పదినుంచి నూట ఏభై సార్లు కొట్టుకుంటుంది.

● సెక్స్ పరంగా ఎగ్జయిట్ అయినపుడు వక్షోజాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది.

కొసమెరుపు ఏమిటంటే సెక్స్‌లో ఎటువంటి ఇన్‌హిబిషన్స్ లేకుండా ఫ్రీగా మూవ్ కావాలి. సెక్స్‌లోని థ్రిల్‌ని మిస్‌కాకండి.

-విశ్లేష

తీసుకుంది. ఇప్పుడేమో ఇతగాడు తదేకంగా దానివైపే చూస్తున్నాడు. జీవితంలో ఎప్పుడూ పుట్టుమచ్చ చూల్లేదో? ఆడదాన్ని చూల్లేదో? తనకేమో ముళ్ళమీద కూర్చున్నట్టుంది.

ఆమె అతణ్ణి 'వోచర్' (నోట్ల తాలూకు వివరాలు రాసి ఉండే స్లిప్) అడిగింది. అతడి కివేమీ పట్టలేదు. పుట్టుమచ్చనెలా స్వంతం చేసుకోవాలా అని ఆలోచిస్తున్నాడు. ఆమె గట్టిగా ''హలో, ఏంటలా మునిగిపోయారు. వోచర్ ఇవ్వండి'' అంది.

అతడు అదిరిపడి కంగారుగా ''మచ్చ, పుట్టుమచ్చ'' అన్నాడు. బ్యాంక్‌లో ఉన్నవాళ్ళంతా గొల్లున నవ్వారు. ఆమె కోపంగా మేనేజర్‌కి రాజీనామా పడేసి గునగునా వెళ్లిపోయింది.

ఇంటికి వెళ్ళగానే వెంకట్రామయ్య ''అదేమిటమ్మాయ్, అప్పుడే వచ్చావ్?'' అనడిగాడు ఆశ్చర్యపోతూ.

''నేను రాజీనామా చేసేసాను నాన్నా''

''అయ్యో, పెళ్ళయ్యాక మొగుణ్ణడిగి ఉద్యోగం మానేయాలి కానీ ఇప్పుడప్పుడే మానేస్తే ఎలా?''

శిరీష నేతుపడ్డ నాగుపాములా, నేయి పోసిన అగ్నిలా, అచ్చం పారిజాతాపహరణం కావ్యంలోని సత్యభామలా బుస్సుమంది.

ఆమె బుస్సుమంటోందని వెంకట్రామయ్య కామ్‌గా ఊరుకున్నాడు.

★ ★ ★

ఎలాగోలా మరుసటి రోజు శిరీషని పెళ్లిచూపులకి ఒప్పించారు. మాట ఇచ్చామని, వచ్చేవాళ్ళని వద్దంటే బావుండదని, ఇలా కూర్చుంటే చాలనీ, తరువాత నచ్చలేదని కబురు చేద్దామని, ఈ ఒక్కసారికి తమమాట మన్నించమని వేడుకున్నారు. శిరీష తల ఎలా ఊపిందో అర్థం కాలేదు. మొత్తానికి శిరీష తల్లిదండ్రులు స్థిమిత పడ్డారు.

★ ★ ★

శిరీష మంచం మీద నీరసంగా బోర్లాపడింది. ఎందుకు ఈ మధ్య అందరూ తనమీద కక్షగట్టినట్టు ప్రవర్తిస్తున్నారు? ఎందుకు తన పెళ్లిచేసి పంపించాలనుకుంటున్నారు? తానేమన్నా వాళ్ళకు భారంగా ఉన్నానా? చక్కగా ఉద్యోగం చేసి సంపాదిస్తున్నానే? ఇంకెందుకిలా చేస్తున్నారు?

ఎదురింటి మీనాక్షి లేదూ, ఆమె మొగుడు రోజూ తాగొచ్చి తంతాడట. వెనకింటి విశాలాక్షి మొగుడు రోజూ కట్నం తీసుకురమ్మని కాల్చుకు తింటాడట. రెండిళ్ళ అవతల ఉన్న రమణాక్షి మొగుడు వాడివంక ఎందుకు చూశావ్? వీడితో ఏం మాట్లాడావ్? అని రోజూ వాతలు పెడతాడట. తనకు ఏడుపొచ్చేస్తోంది. తన బాధెవరూ అర్థం చేసుకోవటం లేదు. ఈ మధ్య తమ్ముడు దిలీప్ కూడా పక్కింటి ప్రత్యూషతో తిరుగుతున్నాడు. పైగా, అక్కా నువ్వు తొందరగా పెళ్లిచేసుకోవే లేకుంటే ప్రత్యూష ఎవరినైనా చూసుకుని లేచిపోతానంటోందే అని రోజూ సతాయిస్తున్నాడు.

కాస్త మూతిమీద మీసం మొలవగానే పోటుగాడైపోయాడు. తను పెళ్లి చేసుకుంటే నాన్నతో కబుర్లుండవు. అమ్మతో అల్లర్లుండవు. తమ్ముడితో ఆటలుండవు. అత్తామామల ఆరళ్ళు, మొగుడి సాధింపులు, ఆడపడుచు చీదరింపులు తప్ప. అమ్మో, పెళ్లిమాత్రం అస్సలు చేసుకోకూడదు.

★ ★ ★

మరుసటి రోజు శిరీషని సినిమాల్లో హీరోయిన్లా అలంకరించి కూర్చోబెట్టారు. ఆమె సఖి సినిమాలో షాలినిలా ఉంది. తను మాధవన్‌లా ఉంటానా? అనుకున్నాడతను. ఏమో, కాలేజీలో చదివేప్పుడు అమ్మాయిలు వెంటపడేవారు. ఇంతలో ఎవరో-

''మనోజ్ అమ్మాయిని బాగా చూసుకో తరువాత ఇబ్బంది పడొద్దు'' అన్నారు.

అంటే ఈయనగారి పేరు మనోజ్ అన్నమాట అనుకుంది శిరీష.

''అమ్మాయ్ కొద్దిగా తలెత్తి అబ్బాయిని చూసుకోవమ్మాయ్'' అని ఎవరో అంటే కొద్దిగా తలెత్తి చూసింది. అంతే- కోపరం నెత్తికెక్కింది. మనోజ్ ఎవరో కాదు, బ్యాంకులో పుట్టుమచ్చ...

ఆమె దిగ్గున లేచి ''నాకు నచ్చలేదు'' అని తిరిగి చూడకుండా రుసరుసలాడుతూ లోపలికి వెళ్లిపోయింది.

మనోజ్ మొహం వాడిపోయింది. అతడి తల్లిదండ్రులకి పౌరుషం పొంగుకొచ్చింది. వెంకట్రామయ్య వాళ్ళకి చిన్నపిల్ల, తెలియదనీ, అదనీ ఇదనీ ఎంత సర్దిచెప్పినా వినకుండా వెళ్లిపోయారు.

వాళ్ళు వెళ్లిపోయాక శిరీష తల్లి గయ్యిమంది.

''దాన్ని గారాబం చెయ్యొద్దంటే విన్నారు కాదు. ఇప్పుడు చూడండి ఏం జరిగిందో. కుర్రాడు బంగారంలా ఉన్నాడు. దానికి నచ్చలేదట. ఇదో మహారాణి'' అంటూ దీర్ఘాలు తీస్తోంది.

వెంకట్రామయ్య విసుక్కుంటూ ''మువ్వొండెహె, నా కూతురు మహారాణి కాకపోతే మరేంటి? దానికి మహారాజును కాదు చుక్కల్లో చంద్రుణ్నైనా తీసుకొస్తాను చూస్తుండు'' అన్నాడు మీసం మెలేస్తూ.

ఇది జరిగిన కొన్నాళ్ళకి ప్రత్యూష గర్భవతి అయిందన్న వార్త గుప్పుమంది. ప్రత్యూష బలగమంతా వెంకట్రామయ్య మీదికి యుద్ధానికి వచ్చింది. మా అమ్మాయిని మాయ చేశాడని వాళ్ళు, మా అబ్బాయిని వల్లో వేసుకుందని వీళ్ళు, మీ అబ్బాయి ఇలాంటి వాడనుకోలేదని వాళ్ళు, మీ అమ్మాయి ఎంత సుద్దపూసో తెలుస్తూనే ఉందిగా అని వీళ్ళు ఇలా ఎవరికి వాళ్ళు ఎదుటి వాళ్ళమీద దుమ్మెత్తి పోసుకున్నారు. దుమ్మంతా అయిపోయాక వాళ్ళిద్దరికి పెళ్ళి చేసెయ్యాలని కాంప్రమైజ్ అయ్యారు.

వెంకట్రామయ్య శిరీషతో ''అమ్మాయ్, నీ తమ్ముడు చేసిన నిర్వాకం చూశావుగా. ఎలాంటి అబ్బాయి కావాలో చెప్పు. ఏడేడు సముద్రాల అవతల ఉన్నా బాలనాగమ్మ కథలో బాలవర్ధిరాజులా గాలించి తెస్తాను'' అన్నాడు.

''మీ ఇష్టం, ఎలాంటివాడైనా ఫరవాలేదు నాన్నా'' అంది శిరీష నూతిలోంచి మాట్లాడుతున్నట్టు.

★ ★ ★

అది శిరీష, మనోజ్‌ల శోభనం. వెన్నెల్లో డాబాపైన వాళ్ళ శోభనాన్ని ఏర్పాటు చేయించాడు వెంకట్రామయ్య. భావుకుడు. వాళ్ళ శోభనాన్ని చూద్దామనేమో వెన్నెల విరగబడి కాస్తోంది.

శిరీష కాస్త దూరంగా తలవాల్చుకుని కూర్చుంది. మనోజ్‌కి ఎలా మాటలు కలపాలో అర్థం కాలేదు. ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి ''ఆడవాళ్ళ మనస్తత్వం ఏమిటో అర్థం కాదు'' అన్నాడు.

ఆమె చిత్రంగా చూసింది.

''పెళ్లి చూపుల్లో నేను నచ్చలేదన్నావ్. అలాంటిది, వేరే అమ్మాయితో పెళ్లి చూపులు చెడగొట్టడానికి శాస్త్రిగారికెందుకు వెయ్యిరూపాయలు లంచమిచ్చావ్?'' అనడిగాడు మనోజ్.

శిరీష గతుక్కుమంది. ఈ విషయం అతడికెలా తెలిసిందో అర్థం కాలేదు. అయినా తను మాత్రం, అతడు పెళ్లిచూపులన్నది ఉత్తుత్తినే తనను భయపెట్టడానికి అబద్ధమాడాడు. అతడికి తనంటే ప్రాణమనీ, తనని క్యాష్‌కౌంటర్లో కూర్చోబెట్టడానికి బ్యాంక్ మేనేజర్‌కి పదిహేనొందలు, తమ పెద్దవాళ్ళ మధ్య పెళ్లి రాయబారాలు నడపటానికి ఎదురింటి ''ముదురు''చింటూ గాడికి ఫైవ్‌స్టార్ చాక్లెట్లు లంచంగా ఇచ్చాడని గుర్తించలేనంత అమాయకురాలేంకాదు.

''ఏం మాట్లాడవ్?'' అన్నాడతను.

''ఏం లేదు, మీరు కవితలు రాస్తారటగా, ఒక కవిత చెప్పరూ ప్లీజ్''

''అమ్మో ఇప్పుడా?''

''ఇప్పుడే''

''దానికిది సమయం కాదేమో?'' కొంటెగా చూస్తూ అన్నాడు.

ఆమె లేచి వెళ్లిపోయింది. మనోజ్ చేయి పట్టుకు లాగేడు. ఆమె అతడి వళ్ళో వచ్చి పడింది. చివ్వున స్ప్రింగ్‌లా అతడి వళ్ళోంచి లేచి కాస్త ఎడంగా కూర్చుంది.

''ఆడవాళ్ళ చేతలకి అర్థాలు వేరులే'' అంటుంటే, శిరీష అతడి భుజం మీద గట్టిగా గిచ్చింది. అతడు అబ్బా అనకముందే అతడి పెదాల్ని తన పెదాల్తో మూసేసింది. అదే అదునుగా, ఆమె కింది పెదవిమీద పుట్టుమచ్చ అతడి పళ్ళమధ్య నలుగుతోంది.




ఆమెకు నొప్పిగా అన్పించింది.

హాయైన నొప్పి- మత్తైన నొప్పి- గమ్మత్తైన నొప్పి-చంద్రుడికే అలా చూసే భాగ్యాన్ని వాళ్ళు కల్పిస్తే, చంద్రుడు వాళ్ళకి వెన్నెల లంచంగా పడేశాడు.

ఎవరికీ తెలియని విషయం ఒకటుంది. అదేంటంటే, ప్రత్యూష తను గర్భవతినని అబద్ధం చెప్పటానికి దిలీప్ ఆమె కోరినన్ని ముద్దులు లంచంగా ఇవ్వాల్సి వచ్చింది.

★